అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 246 మంగళవారం 23 డిసెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -7 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


6

### రన్‌వెపై నేలపై కూర్చుని పరీక్ష ఒడిషా ఘటనపై సోషల్ మీడియాలో వైరల్

## ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

హకీంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం


2లో

## గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

### - ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని మోడీ



**పనాజి,డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సార థ్యంలోని ఎన్డీయే ఘన విజయం సాధిం చడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. సుపరిపాలన, ప్రగతిశీల రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని ప్రశంసించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మిగతా2లో...



## ఇస్రో మరో భారీ ప్రయత్నం

### - 24 బాహుబలి రాకెట్ ప్రయోగం

**నెల్లూరు,డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించింది. గతంలో మిగతా2లో...

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

● మంత్రులను ప్రత్యేకంగా అభినందనలు ● జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాల్సిందే

● కెసిఆర్ అసత్యప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి ● మంత్రులతో సమీక్షలో సిఎం రేవంత్



**హైదరాబాద్,డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మిగతా2లో...




### నేషనల్ హెరాల్డ్ కేసులో

## ఇడి సవాల్

**ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్**

**సోనియా, రాహుల్‌కు నోటీసులు..మార్చి12కు విచారణ వాయిదా**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ ఛార్జిషీటుపై ట్రయిల్ కోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను దర్యాప్తు సంస్థ హైకోర్టులో సోమవారంనాడు సవాలు చేసింది. దీంతో కేసులో నిందితులైన కాంగ్రెస్ నేతలు సోని యాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు మిగతా2లో...

### జనవరి 13 నుంచి

## కైట్ ఫెస్టివల్

- ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష
- పునరుద్దరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన


2లో

## క్రైస్తవులకు అండగా కూటమి ప్రభుత్వం





## పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

### - ఫోటోల మార్ఫింగ్‌పై ఢిల్లీ కోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ దాఖలు చేసిన వ్యక్తిత్వ హక్కుల పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టుసోమవారం విచారణ చేపట్టింది. జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం ఈ వ్యవహారాన్ని పరిశీలించింది. సామాజిక మాధ్యమాల్లో తమ ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాణిజ్య అవసరాలకు మిగతా2లో...

## కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి

రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?

పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు

ఇవన్ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి

పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన

కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు


2లో

# యువతకు వేదికగా జనసేన


## 'పదవి- బాద్యత' సమావేశంలో పవన్




**గుంటూరు,డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టినట్లు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. యువతను రాజకీయంగా భాగస్వామ్యం చేయాలని, వారు రాజకీయంగా ఎదుగుదలకు దోహదపడాలన్న సంకల్పంతో ఉన్నామని అన్నారు. కొత్త పంథాను నమ్ముకొని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారని, సిద్దాంతాలను వదల్లేక వేలాది మంది చనిపోయారని అన్నారు. ఐడియాలజీ సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జనసేన నిర్వహించిన 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని అందుకే మీ అందరికీ పదవులు వచ్చాయన్నారు. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలన్నారు. కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలని పవన్ పేర్కొన్నారు. జనసేన నిస్వార్థ రాజకీయాలతో కూటమిలో భాగమై, ప్రజలకు సేవ చేస్తోందన్నారు.

## వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

● సోషల్ మీడియా వెట్టింగ్‌పై యూఎస్ వివరణ ● వీసా దుర్వినియోగం అరికట్టడానకే అని వెల్లడి


2లో

## కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు

హామీలపై మాయ మాటలు చెబితే ఎలా

ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు

మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు


2లో

# వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**అమెరికా దౌత్య కార్యాలయం హెచ్-1, హెచ్-4 వీసా దరఖాస్తుదారుల కోసం గ్లోబల్ అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 15 నుంచి 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్' వీసా స్క్రీనింగ్‌లో భాగంగా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ ప్రెజెన్స్ అంటే సోషల్ మీడియా, డిజిటల్ యాక్టివిటీ సమీక్ష పరిధిని విస్తరించినట్లు వెల్లడించింది. ఈ కొత్త విధానం అన్ని దేశాలకు చెందిన దరఖాస్తుదారులకు వర్తించనుంది. ఈ చర్య వీసా కార్యక్రమం దుర్వినియోగాన్ని అరికట్టడం కోసమేనని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టం చేసింది. ఫేక్ జాబ్ ఆఫర్లు, తప్పుడు సమాచారం, మధ్యవర్తుల పాత్ర వంటి అక్రమాలను నియంత్రించడం ద్వారా అమెరికా సంస్థలు నిజమైన, అర్హత కలిగిన తాత్కాలిక విదేశీ ఉద్యోగులను నియమించుకునేలా చేయడమే లక్ష్యమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా ఎంబసీలు, కాన్సులేట్లు వీసా దరఖాస్తులను యథావిధిగా స్వీకరిస్తూ ప్రాసెస్ చేస్తున్నాయి. అయితే ఆన్‌లైన్ సమీక్ష విస్తరణ కారణంగా అదనపు ప్రాసెసింగ్ సమయం పట్టే అవకాశం ఉందని దరఖాస్తుదారులకు ముందుగానే సూచించారు. వీసా వ్యవస్థలో మోసాలు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, తప్పుదారి పట్టించే సమాచారం వంటి అంశాలపై అమెరికా గత కొంతకాలంగా కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియా, ఆన్‌లైన్ కార్యకలాపాల సమీక్షను స్టాండర్డ్ వీసా స్క్రీనింగ్‌లో భాగంగా చేర్చింది. ఇది ఏ ఒక్క దేశం లేదా సమూహాన్ని లక్ష్యంగా చేసుకున్న చర్య కాదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం అనంతరం అమెరికాలో ఉద్యోగం కోరుకునే పలువురు దరఖాస్తుదారులు గోప్యతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్స్ పబ్లిక్‌గా ఉంచడం వల్ల వ్యక్తిగత సమాచారం డేటా బ్రోకర్ల చేతుల్లోకి వెళ్లి కాపీ లేదా అమ్మకం జరిగే ప్రమాదం ఉందని కొందరు అభిప్రాయపడ్డారు. కొంతమంది దరఖాస్తుదారులు ప్రభుత్వమే అధికారిక అకౌంట్ల నుంచి రిక్వెస్ట్ పంపడం, లేదా వీసా ఇంటర్వ్యూ సమయంలో మొబైల్ ద్వారా ప్రొ÷ల్ చూపించే అవకాశం ఇవ్వాలని సూచించారు. అయితే ఈ అభ్యంతరాలపై ఇప్పటివరకు అమెరికా అధికారులు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయలేదు. అమెరికా అధికారుల ప్రకారం ఆన్‌లైన్ ప్రెజెన్స్ సమీక్ష ప్రపంచవ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తుదారులకు సమానంగా వర్తిస్తుంది. వీసా పక్రియ యొక్క విశ్వసనీయతను కాపాడటమే దీని ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిందామని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై బిఆర్ఎస్ తీరును ఎండగట్టి,నదీ జలాలు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన అసెంబ్లీలో ప్రధానంగా చర్చ జరుగనుందని సమాచారం. అంతేకాదు ఎంపీటీసీ, జడ్జీటీసీ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలి? అనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. అంతేకాదు జిహెచ్ఎంసి ఎన్నిలకపై కూడా అధికార పార్టీ దృష్టి సారించనుంది. అలానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లపై కూడా రేవంత్ సర్కార్ చర్చించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు దిశగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచించనుందని సమాచారం.

# కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

**పెద్దపల్లి,డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

# జనవరి13 నుంచి కైట్ ఫెస్టివల్

**హైదరాబాద్,డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఎ , హైడ్రా తరపున ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. మావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం , ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.

# కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

**హైదరాబాద్,డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**ంవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుందంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము పార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు.

# ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

**హైదరాబాద్,డిసెంబర్ 22 జర్నలిస్ట్ జర్నీ న్యూస్** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్ము హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో దిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

# గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

(మొదటి పేజీ తరువాయి)

ట్వీట్ చేశారు. 'సుపరిపాలనకు గోవా ప్రజలు అండగా నిలిచారు. ప్రగతిశీలక రాజకీయాలకు పట్టం కట్టారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ-ఎంజీపీ (ఎన్డీయే) కుటుంబానికి బలమైన మద్దతు ఇచ్చిన నా సోదరులకు, సోదరీమణులకు కృతజ్ఞతలు' అని అన్నారు. గోవా అభివృద్ధి దిశగా ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలకు ప్రజాతీర్పు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం పునరకింతమవుతుందని పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైన కార్యకర్తలను ప్రధాని అభినందించారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీపై నమ్మకం ఉంచి ఘన విజయం అందించిన ఓటర్లకు ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ-ఎంజీపీ కూటమి నుంచి గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వంపై ప్రజలు నిర్ణయాత్మక తీర్పునిచ్చారని అన్నారు. 'గోవాలో బీజేపీ నెంబర్ 1. ఇంతటి ఘనవిజయంతో బీజేపీని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సీఎం పేర్కొన్నారు. గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల ఫలితాలు సోమవారంనాడు వెలువడ్డాయి. మొత్తం 50 సీట్లలో 30 సీట్లు బీజేపీ గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు, స్వతంత్ర అభ్యర్థులు 5 సీట్లు గెలుచుకున్నారు. మహారాష్ట్ర గోమంతక్ పార్టీ (ఎండీపీ) రెండు స్థానాల్లో గెలుపొందగా, గోవా ఫార్వార్డ్ పార్టీ (జీఎఫ్‌పీ), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), రివల్యూషనరీ గోన్స్ పార్టీ (ఆర్‌జీపీ) ఒక్కో సీటు చెప్పున గెలుచుకున్నాయి. బీజేపీ ఈ ఎన్నికల్లో ఎంజీపీతో కలిసి పోటీ చేయగా, జీఎఫ్‌పీ పొత్తుతో కాంగ్రెస్ పోటీ చేసింది. 2027లో గోవా అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 2012 నుంచి రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంది.

# ఇస్రో మరో భారీ ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌వీఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌వీఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో చైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌వీఎం-2 ఎం6ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఈడీ దర్యాప్తు పూర్తి చేసిందని, సాక్ష్యాలను సేకరించిందని, కేసులో భాగంగా పలుచోట్ల సోదాలు కూడా జరిపిందని చెప్పారు. ఈడీ ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకోకుండా దిగువ కోర్టు తప్పు చేసిందని ఆయన వాదించారు. ఈ కేసుపై తదుపరి విచారణను వచ్చే మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు గత మంగళవారంనాడు నిరాకరించింది. చార్జిషీటును తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా కాకుండా, ప్రైవేటు వక్తి సుబ్రమణ్యం స్వామి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా చార్జిషీటును పరిగణనలోకి తీసుకోలేమని ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గాగ్నే తప్పుపట్టారు. చట్టం ప్రకారం దీన్ని విచారించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ప్రత్యేక న్యాయమూర్తి గుర్తుచేశారు. అలాంటప్పుడు ఈడీ చార్జిషీటు ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటే అవుతుందని అభిప్రాయపడ్డారు. అయితే ఈ కేసులో ఈడీ దర్యాప్తును కొనసాగించవచ్చని కోర్టు ఆదేశాలిచ్చింది. ఈడీ ఛార్జిషీట్లులో సోనియగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతో పాటు సుమన్ దూబే, శామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్, సునీల్ భండారి పేర్లు చేర్చింది.

# పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించడం, తప్పుడు ప్రచారం చేయడం వల్ల తమ వ్యక్తిత్వ హక్కులకు భంగం వాటిల్లుతోందని ఎన్టీఆర్, పవన్ కల్యాణ్ పిటిషన్లలో పేర్కొన్నారు. వీరిద్దరి తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ వాదనలు వినిపించారు. మార్ఫింగ్ ఫొటోలు, అవమానకర పోస్టులు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కేసుల్లో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, గూగుల్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే కొన్ని లింకులను తొలగించినట్లు ప్రతివాదులు కోర్టుకు వివరించారు. అయితే తొలగించిన లింకులపై ఆదేశాలు జారీ చేయడానికి ముందు సంబంధిత ఖాతాదారులకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. లింకులు అభిమానుల ఖాతాల నుంచి వచ్చినవని ఇన్‌స్టాగ్రామ్ నిరాకరణతో స్పష్టంగా పేర్కొనాలని హైకోర్టు సూచించింది. గూగుల్ తమ వినియోగదారులకు ఈ విషయాన్ని తెలియజేయాలని లేదా ఖాతాలను నిలిపివేయాలని ఆదేశించింది. సంబంధిత లాగిన్ వివరాలను మూడు వారాల్లో అందించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను మే 12వ తేదీకి వాయిదా వేసింది.

# జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన

## - జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

**హైదరాబాద్,డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్‌ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్‌ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నామన్నారు.

## పెంట్లం గ్రామ పంచాయితీ లో ప్రమాణ స్వీకారం రోజే "మేనమామ కానుక"పథకం అమలు



**అన్నపురెడ్డిపల్లి/డిసెంబర్22(జర్నలిస్ట్ వార్త):** ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల లో అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ గా విజయం సాధించిన కారం శివ తన ప్రచారం లో ఇచ్చిన హామీని నెరవేర్చారు. పెంట్లం గ్రామ పంచాయితీ పరిధి లో బిడ్డకు జన్మనిచ్చిన వారందరికీ "మేనమామ కానుక"పేరు తో తన సొంత నిధుల నుంచి రూ.3,116 అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ రోజు తను సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తను హామీ ఇచ్చిన పథకాన్ని అమలు చేశారు. పంచాయితీ పరిధి లో బిడ్డకు జన్మనిచ్చిన ఓ బాలింత కు రూ.3,116అందజేశారు.

## బుర్రకాయల గూడెం ఆదర్శ గ్రామాంగా తీర్చిదిద్దాలి

### - మాజీ జెడ్పిటిసి శివ శంకర్ గౌడ్.



**గణపురం /డిసెంబర్22 (జర్నలిస్ట్ వార్త):**గణపురం మండలం బురకాయగూడెంను ఆదర్శ గ్రామంగా నూతన సర్పంచ్ తుమ్మల సంపత్ తీర్చిదిద్దాలని మాజీ జెడ్పిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ పేర్కొన్నారు. బుర్రకాయల గూడెం గ్రామ సర్పంచ్ గా తుమ్మల సంపత్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా విజయం సాధించారు. దీంతో మాజీ జెడ్పిటిసి ని సర్పంచ్ సంపత్ సాదరంగా పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అతిథిగా పిలవడంతో పెద్ద మనసుతో గ్రామానికి వెళ్లి నూతన సర్పంచి సంపదను శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామ నూతన సర్పంచ్ సంపత్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలందరూ మాజీ జెడ్పిటిసి శాలువాలతో సన్మానించి తమకు సలహాలు సూచనలు అందించాలని కోరారు. మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో ఉంటూ గ్రామ అభివృద్ధికి అందరూ పాటుపడాలని సూచించారు. చిన్న గ్రామపంచాయతీని అందరు కలిస్తే అభివృద్ధి పథంలో మండలంలో ముందంజలో తీసుకెళ్లవచ్చునాని అన్నారు. అలాగే బుర్రకాయల గూడెం గ్రామాన్ని నా రాజకీయ జీవితంలో మర్చిపోను అని, ఎప్పుడు ఏ సమస్య ఉన్న మీ వద్దకు వచ్చి సమస్య పరిష్కరించే వరకు పాటుపడతానని పేర్కొన్నారు. మీరందరూ నాపై చూపించే ఆదరాభిమానాలను ఇలానే చూపించాలని, మీకు ఎల్లవేళలా అండగా నిలుస్తానని ఈ సందర్భంగా శివశంకర్ గౌడ్ నూతన పాలకవర్గం కు గ్రామస్తులకు సూచించారు. మంచి పరిపాలన చేస్తే ప్రజలు ఏనాడు మర్చిపోరని, మంచి ప్రజాసేవ పరిపాలన చేస్తే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## గ్రామాభివృద్దే ధ్యేయంగా పని చేయాలి,ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



**భద్రాద్రి జిల్లా/డిసెంబర్22 (జర్నలిస్ట్ వార్త):** సుజాతనగర్ మండలం గరీబ్ పేట, రాఘవాపురం, సింగభూపాలెం, సర్వారం గ్రామ పంచాయతీ సర్పంచ్ లుగా విజయం సాధించి ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సర్పంచ్ పదవి బాధ్యతాయుతమైందని, గెలిచిన సర్పంచ్ ప్రజలందరిని కలుపుకుపోతూ ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మండలంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్, కొత్తగూడెం సొసైటీ మాజీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లింగం పిచ్చిరెడ్డి,కిసాన్ కాంగ్రెస్ నాయకులు పైడా. రాజేంద్రప్రసాద్,మడిపల్లి. శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ నాయకులు అబీద్, కోటేష్,గ్రామ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్ మరియు కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవ సర్పంచ్ బానోతు బాలును సన్మానించిన అక్కెనపెల్లి బాలరాజు



**స్టేషన్ ఘన్ పూర్/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని జిట్టగూడేం గ్రామ పంచాయతీ కార్యా లయంలో నూతన సర్పంచ్ బానోతు బాలు నాయక్, ఉపసర్పంచ్ లునావత్ రజిత రవీందర్,వార్డుసభ్యులు పదవి ప్రమాణస్వీకారం చేసారు. ఈసందర్భంగా బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు, మాజీ ఎంపీటీసీ అక్కెనపెల్లి బాలరాజు, కాంటెస్టెంట్ సర్పంచ్ అభ్యర్థి మారపాక కవితమనోహర్ సోమవారం నూతనసర్పంచ్ బానోతు బాలు నాయక్, ఉపసర్పంచ్ లునావ త్ రజిత రవీంద ర్, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభి వృద్దే లక్ష్యంగా అన్ని విధాల కృషి చేయాలని కోరారు. పార్టీలకతీతంగా అందరినీ కలుపుకుపోయి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దాలని అన్నారు. ప్రజలందరి సహకారం ఉంటేనే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ బానోతు బాలు నాయక్, ఉపసర్పంచ్ లునా వత్ రజిత రవీందర్,మాజీసర్పంచ్ మాలోతు లలిత హనుమంత్, మాజీ ఉపసర్పంచ్ బానోతు రవీందర్, నాయకులు జయపాల్ నాయక్, మల్లేశం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విపత్తుల నిర్వహణపై మోరంచపల్లి వాగులో మాక్ డ్రిల్ నిర్వహణ

### వరదల వంటి విపత్తుల సమయంలో సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలి -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి /డిసెంబర్22 (జర్నలిస్ట్ వార్త):** జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డిఎంఏ) ఆదేశాల మేరకు సోమవారం మోరంచపల్లి వాగు పరిధిలో వరదల వంటి విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై సమగ్ర మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వయంగా పర్యవేక్షించారు.

భారీ వర్షాల కారణంగా వరదలు రావడం, వాగులు ఉప్పొంగడం, ప్రజలు మరియు పశువులు నీటిలో చిక్కుకుపోవడం వంటి విపత్తు పరిస్థితుల్లో ప్రజలను, పశువులను కాపాడేందుకు ముందస్తు అవగహన కార్యక్రమం మాక్ డ్రిల్ ఎంతనానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. వరదల సమయంలో జిల్లా యంత్రాంగం తక్షణమే ఎలా స్పందించాలి, వివిధ శాఖలు సమన్వయంతో సహాయక చర్యలను ఎలా అమలు చేయాలి అనే అంశాలపై ప్రత్యక్షంగా ప్రదర్శించారు.మోరంచపల్లి వాగులో వరద ప్రవాహంలో చిక్కుకున్న వ్యక్తులను,



పశువులను సురక్షితంగా రక్షించే విధానాలు, నీటిలో కొట్టుకుపోయిన వారిని గుర్తించి బయటకు తీసుకురావడం, అవసరమైతే పరిసర కాలనీలను ఖాళీ చేయించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాలను మాక్ డ్రిల్ ద్వారా చూపించారు. అలాగే అత్యవసర సేవలు తదితర అంశాలను వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, పోలీస్, అగ్నిమాపక శాఖ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖ పాల్గొని సహాయక చర్యలను విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. విపత్తుల సమయంలో ముందస్తు సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్ నిర్వహణ ద్వారా అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన అవగాహన పెరిగి, విపత్తు పరిస్థితుల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆశోక్ కుమార్, విజయలక్ష్మి, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్, పశు సంవర్ధక శాఖ అధికారి డా కుమార స్వామి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్,
జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ బసవ ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, ఈడీఎం శ్రీకాంత్ వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన కొత్త సర్పంచులు










**రాయపర్తి/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పంచాయితీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులు,ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. మండలంలోని 40 గ్రామపంచాయతీలలో ప్రమాణస్వీకారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపించింది. మండలంలోని జయరాం తండ(ఎస్) గుగులోత్ రమేష్,జయరాం తండ(కే) లావుడ్య శిల్పనరేష్, కొండూరు సర్పంచ్ గా రాయిని యాకయ్య,కేశాపురం గ్రామ సర్పంచ్ గా గుజే సుధాకర్,రాయపర్తి సర్పంచ్ గా గారే సహేంద్రభిక్షపతి,బూరాహన్ పల్లి గ్రామ సర్పంచ్ గా సూధుల ఉమాదేవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన సర్పంచ్ లు మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబమని గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాకే మంచి పేరు ప్రతిష్టలు తీసుకువస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు కార్యదర్శులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా..

### ప్రమాణ స్వీకార మహోత్సవంలోసర్పంచ్ కృష్ణారావు, ఉప సర్పంచ్ రణధీర్





**వైరా/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో స్టేజీ పినపాక గ్రామాన్ని అభివృద్ధిలో ముందుంచుతానని నూతన సర్పంచ్ తుమ్మలపల్లి కృష్ణారావు . సోమవారం నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సర్పంచ్, ఉప సర్పంచ్,
వార్డ్ మెంబర్స్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు, మిఠాయిలు పంచటం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ కృష్ణారావు గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్, రాజకీయాలకతీతంగా తనను కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని పార్టీల నాయకులు, గ్రామ ప్రజల సలహాలు, సూచనలు మేరకు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. సర్పంచ్ గా అవకాశం కల్పించినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ఉప సర్పంచ్ గుడిపూడి రణధీర్, వార్డు మెంబర్స్ , సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బొ్రా. రాజశేఖర్, సూతకాని. జైపాల్, కట్ల. రంగారావు, మచ్చ. బుజ్జి, పులవరాజు, శ్రీనివాసరాజు, నాగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు
లక్ష్మి, వెంకటేశ్వరరావు, సురేష్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పంచాయితీ శాఖపాల్గొన్నారు.

## బయ్యారం సర్పంచ్ గా గుగులోత్ శాంతి, ఉపసర్పంచ్ గా ఏనుగుల ఉమ ప్రమాణ స్వీకారం.

**బయ్యారం/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండలంలోని అత్యధిక ఓటర్లు కలిగిన బయ్యారం మేజర్ గ్రామపంచాయతీకి సర్పంచ్ గా గూగుల్ శాంతి, ఉపసర్పంచ్ గా ఏనుగుల ఉమను సోమవారం పంచాయతీ కార్యాలయంలో బయ్యారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ నాగరాజు ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా 14 మంది గెలుపొందిన వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోత్ శాంతి మాట్లాడుతూ ప్రణాళిక పద్ధతిలో బయ్యారం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని, గ్రామంలో మురుగు కాలువలు, అంతర్గత రహదారులు, విద్యుత్తు, తాగునీరు వంటి మౌలిక వసతులకు శాశ్వత పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేస్తాను. అన్ని



కాలనీలకు మిషన్ భగీరథ నీరు సరఫరా అందిస్తాం. కొత్త పైపులైన్లు వేయించి తాగునీటిని అందిస్తా. గ్రామంలో మురుగు నీరు నిల్వకుండా ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ పరిధిలో మౌలిక వసతులను కల్పిస్తూ, గ్రామ అభివృద్ధికి పాటుపడతానని దీనికి అధికారులు, ప్రతిపక్ష నాయకులు సహకరించాలని కోరారు. ఏదైనా సమస్య ఉంటే తమకు నేరుగా ఎప్పుడైనా కలవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ లోగెలుపొందిన వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముల్కూరి వీరారెడ్డి, కొండపల్లి లక్ష్మి, రేలా ఆగిరెడ్డి, మాజీ ఎంపీపీ కిషన్ నాయక్, రావూరి రామచంద్రయ్య, నామా బాబురావు, రెంటాల ఇంద్రారెడ్డి, నందగిరి భద్రయ్య, నాయిని శ్రీనివాస్ రెడ్డి, మేడె బాబు, సోమిరెడ్డి, పులి మల్లయ్య, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక బ్రోచర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల శర్మ



**భూపాలపల్లి /డిసెంబర్ 22 (జర్నలిస్ట్ వార్త):** సోమవారం ఐడిఓసి కార్యాలయంలో పర్యాటక బోచర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపర్యాటక ప్రదేశాల సమాచారంపై పోటీలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. పర్యాటకశాఖ 100 ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్ చేయడానికి ప్రోత్సాహికుల నుండి పర్యాటక ప్రాంతాలను పర్యాటక శాఖ వెబ్సైట్లో అప్లోడ్ చేయడానికి ఈ పోటీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యం కల్పించే విధంగా 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా మూడు ఫోటోలు, 60 సెకండ్ల వీడియో 100 పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జనవరి 5లోగా గూగుల్ ఫామ్ లో https://FORMS.GLE/VVJB7NZWBUZ7WW.JY6 సమర్పించాలని సూచించారు. అందులో హైదరాబాద్ నుంచి కనెక్టివిటీ, వసతి తదితర వివరాలను తెలియజేయాలని సూచించారు. 50, 30, 20 వేల రూపాయలు బహుమతి ఇస్తామన్నారు. 10 మందికి కన్సోలేషన్ బహుమతులు అంద చేస్తామని, సంక్రాంతి రోజున కైట్ ఫెస్టివల్లో ఈ బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పర్యాటక అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపురం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా


## - సర్పంచ్ కొండం రంగా రెడ్డి



**రాయపర్తి/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** కిష్టాపురం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ కొండం రంగారెడ్డి అన్నారు. సోమవారం కిష్టాపురం గ్రామ నూతన సర్పంచ్ గా గ్రామపంచాయతీ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పార్టీలకు అతీతంగా ఏకగ్రీవ సర్పంచుగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా పార్టీలకు అతీతంగా తమ కుటుంబం గ్రామ ప్రజలకు సేవలు అందిస్తుందని అన్నారు. గ్రామ ప్రజలకు సేవ చేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారంలో గ్రామస్తుల సలహాలు సూచనలు తీసుకుని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండం కృపాకర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మర్సకట్ల ఇందిరకు ఘన సన్మానం

## అభినందించిన కాంగ్రెస్ నాయకులు దుండేటి వీరారెడ్డి.కోడూరు రాము



**తల్లాడ/డిసెంబర్22(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మర్సకట్ల ఇందిర ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధించిన సందర్భంగా ఆ పార్టీ మండల నాయకులు కోడూరి రాము,దుండేటి వీరా రెడ్డి ఘనంగా సన్మానించి సత్కరించారు.మీ రాజకీయ జీవితం గ్రామాభివృద్ధికి ఉన్నతంగా ఉండాలని ఈ సందర్భంగా వారు సూచించారు

# సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన గుగులోత్ స్వప్నవిజయ్



**రాయపర్తి/డియంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని జేతురాం తండ నూతన సర్పంచ్ గా సోమవారం గుగులోత్ స్వప్నవిజయ్ నాయక్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ముందుగా గ్రామ పంచాయితీ కార్యదర్శి రాకేష్ సర్పంచ్ స్వప్న,ఉప సర్పంచ్ రవి నాయక్,వార్డు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్నవిజయ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధె తన లక్ష్యం అన్నారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల సురేందర్ రావు,మల్యాల నర్సింహ మూర్తి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యాతాలకుంట సర్పంచ్ గా తాటి ఈశ్వరి ప్రమాణ స్వీకారం..





**సత్తుపల్లి/డిసెంబర్22(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్ గా తాటి ఈశ్వరి పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె తో పాటు వార్డు మెంబర్ లు కూడా ప్రమాణ స్వీకారం చేసి భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి శాయశక్తులా కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని, గ్రామ ప్రజల అందరకి అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన గ్రామ పంచాయితీ పాలక మండలి కి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం



**రాయపర్తి/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రానికి చెందిన ముద్రబోయిన ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం బాధిత కుటుంబాన్ని ఎస్ ఆర్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 3000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,లేతాకుల రంగా రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల మధుకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, ఎల్లస్వామి, కోలా సంపత్,మాజీ ఎంపీటీసీ లిఖిత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము, పార్టీ ముఖ్య నాయకులు చందు మల్లేష్, ఎండీ అక్బర్, చిన్నాల ఉప్పలయ్య, బండి లింగన్న, కుంట రాంబాబు, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, గారే విష్ణు, ఐత జంపి, మైస వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.ద

# నూతన సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన తోట రామారావు



**తల్లాడ/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలోరామచంద్రపురంగ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార చేసిన సర్పంచ్ తోట రామారావు, ఉపసర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లు ప్రమాణస్వీకారం చేశారు.నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని అభినందనలు తెలిపారు. మండల పరిషత్తు అధికారితో అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్మాట్లాడుతూ జక్కంపూడి కృష్ణమూర్తి ఆశీస్సులతో జక్కంపూడి కిషోర్ సహకారంతో ప్రజల ముందుకు తీసుకువచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించిన, రేగుల రామారావు వెంకటేశ్వర్లు, రామ్ అప్పారావు, దిరిశాల సత్యనారాయణ, సహకారంతో గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.,గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటానని, గ్రామస్తులు అత్యధిక మెజారిటీతో సభ్యులు గెలుపొందారని ఆనందం వ్యక్తం చేశారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భంగపడ్డ కాంగ్రెస్ నాయకుల విమర్శలకు ధీటుగా సమాధానం ఇచ్చిన సండ్ర



**కల్లూరు/డిసెంబర్22(జర్నలిస్ట్ వార్త):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భంగపడ్డ కాంగ్రెస్ నాయకుల విమర్శలకు ధీటుగా సమాధానం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సమాధానంఇచ్చారు. సోమవారం విలేకరుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూఅధికార పార్టీ నాయకులు పోలీసు శాఖ తో అనేక రకాల ఇబ్బందులు పెట్టారు.ఎమ్మెల్యే ఎవరో తెలియని స్థితిలో నియోజకవర్గ ప్రజలు ఉన్నారు.ఎమ్మెల్యే కానీ వ్యక్తి ప్రచార రథం ఎక్కి అసెంబ్లీ ఎన్నికలు తలపించే ప్రచారం చేసినా85 చోట్ల బి ఆర్ ఎస్ పోటీ చేసి 40 కి పైగా స్థానాలు గెలుపొందాం,మేజర్ గ్రామ పంచాయతీలు కైవసం చేసుకున్నామన్నారు.బి ఆర్ ఎస్ గెలుపును తట్టుకోలేక మతి భ్రమించి ఓటేసి గెలిపించిన ప్రజలను అవమానిస్తూ అనైతిక డబ్బులతో గెలిచినట్టు మాట్లాడాడు సరికాదన్నారు.ఈ ఎన్నికల్లో మీరు నిజాయితీగా గెలిచారా గుండె మీద చెయ్యేసుకుని చెప్పగలరా? అంటూ సూటిగా ప్రశ్నించ్చారు.తప్పు చేసిన వాళ్ళకి మేం కొమ్ము కాయడం లేదు.చట్టం ప్రకారం వాళ్ల తప్పు చేస్తే శిక్ష పడుతుంది.నియోజకవర్గం లో ఇసుక మాఫియా ను ప్రోత్సహిస్తుంది ఎవరో అందరికి తెలుసు అన్నారు.మట్టి మాఫియా ను ప్రోత్సహిస్తుంది మీరు కాదా ,మీ పార్టీ పట్టణ నాయకుడు కుమారుడు గంజాయి కేసులో దొరికాడు.ఇలాంటి చిల్లర విషయాలకు మేము ఎప్పుడు స్పందించం. సత్తుపల్లి లో గంజాయి కేసులో మీరు చేసిన అక్రమాలకు సిఐ బదిలీ అయ్యాడు.బిల్డింగులు కట్టిన ప్రతి వారి దగ్గర డబ్బులు వసూలు చేసింది నువ్వు కాదామాకు వ్యతిరేకంగా పోటీ చేస్తే సంక్షేమ పథకాలు రావు అని చెప్పి సిగ్గు లేకుండా గెలిచిన రెబల్స్ ని మా వాళ్ళు అని చెప్తున్నారు, స్వయంగా ఎమ్మెల్యే,ఎమ్మెల్యే భర్త స్వయంగా ప్రత్యేకించి ప్రచారం చేసిన కాకర్లపల్లి ఓడిపోయింది. గంజాయి బ్యాచ్,ఇసుక మాఫియా,మట్టి మాఫియా,పేకాటను ప్రోత్సహిస్తుంది ఎవరో ప్రజలకు తెలుసు,మీరు కూడా గ్రామాల్లో కోట్ల రూపాయలు వెదజల్లారు అవి ఏ మాఫియా నుండి వచ్చిందో చెప్పాలన్నారు.మీరు మాపై చేసిన విమర్శలను పూర్తిగా ఖండిస్తున్నాం, అభివృద్ధిలో పోటీ పడండీ, పుట్టుకతో కాంగ్రెస్ లో ఉన్నట్టు ఇప్పుడు మాట్లాడుతున్నారు.ప్రజా తీర్పును గౌరవించండి. పోలీసులు కూడా 2 ఏళ్లుగా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు.ఇకనైనా మీ పద్ధతి మార్చుకోండి.ఎంపిటిసి జడ్పీటీసీ ఎన్నికల్లో మా శక్తి నీ నిరూపిస్తాం అని తెలిపారు. ఈ సమావేశం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేయాలి

## -చిల్పూర్ దేవస్తానం ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు



**స్టేషన్ ఘన్ పూర్/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త) :** నూతనంగా గెలిచిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేయా లని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్తానం ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. చిల్పూర్ మండలంలోని ఫత్తేపూర్ గ్రామంలో సోమవా రం నూతనంగా గెలిచిన గ్రామ సర్పంచ్ గుగులోతు లక్ష్మీ ఊమ్లు నాయక్, ఉప సర్పంచ్ రంగమ్మ, వార్డు సభ్యులు బాలరాజు, మౌనిక, గద్ద లక్ష్మీ, శాంతమ్మ, నర్సింహ,లలిత, వెంకన్న,మహేందర్, సుచిత్ర ప్రమాన శ్రీకారం చేసి బాద్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిల్పూర్ దేవస్తానం ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు సోమవారం గ్రామ సర్పంచ్ గుగులోతు లక్ష్మీ ఊమ్లునాయక్ తోపాటు ఉప సర్పంచ్ ను,వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానిం చారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనం గా ఎన్నికైన సర్పంచ్,పాలక మండలి సభ్యులు గ్రామ అభివృద్ధే లక్ష్యంగా అన్ని విధాల కృషి చేయాలని అన్నారు. పార్టీలకతీతంగా అందరినీ కలుపుకుపోయి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రజలందరి సహకారం ఉంటేనే గ్రామం అన్నివిధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వం తరపు న వచ్చే నిధులతో గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్య లు పరిష్కరించాలని అన్నారు. ఎంఎల్ఏ కడియం శ్రీహరి, ఎంపి డాక్టర్ కడియం కావ్య సహకారం తో గ్రామంఅన్నివిధాల అభివృద్ధిచెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు రుప్లా నాయక్, రాంలాల్ , మాజీ ఎంపీటీసీ సరిత నర్సింహ, రవి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి దారి తప్పకుండా చూడాలి.

## - ఉపాధ్యాయులు ఈ బాధ్యత తీసుకోవాలి. - కళ్ళు మూస్తే దైవం .. తెరిస్తే దేశం కనపడాలి.

## - ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ భరత్ కుమార్.



**సత్తుపల్లి/డిసెంబర్22(జర్నలిస్ట్ వార్త):** భారతీయ సంస్కృతి దారి తప్పకుండా చూడాల్సిన బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలని ఆర్.ఎస్.ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ (కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్) భరత్ కుమార్ అన్నారు.ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా"దేశ నిర్మాణంలో విద్యాసంస్థల పాత్ర "అనే అంశంపై ఖమ్మం జిల్లాలోని విద్యాసంస్థల యాజమాన్యాల వారితోసమావేశము నిర్వహించారు. ఆర్.ఎస్.ఎస్ ఖమ్మం జిల్లా సంఘచాలక్ లక్కినేని ప్రసాద్ అధ్యక్షతన భారతదేశ పునర్వైభవమే లక్ష్యంగా ఈ సమావేశంలోఅవగాహన కల్పించారు.

భరత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తి, జాతీయభావం పెంపొందించాల్సిన ఆవశ్యకతను వివరించారు.మన శరీరంలో అవయవాలు వేరైనా రక్తసంబంధం ఒకటే... అదేవిధంగా కులాలు, మతాలు వేరైనా ఇతరులను గౌరవించేటప్పుడు అందరూ ఒక్కటే అనే భావన కలిగి ఉండాలని సూచించారు.

ప్రతి మనిషికి కళ్ళు మూస్తే దైవం .కళ్ళు తెరిస్తే దేశం కనిపించేలా దేశభక్తిని పెంచడం ద్వారా మన దేశం విశ్వ గురువుగా ఎదగాలని ఆకాంక్షించారు. నియమము ఉల్లంఘించనందున శ్రీరాముడు దేవుడు అయ్యాడని అని అన్నారు.జాతీయ జెండా ,జాతీయ గీతం ఎలాగో మనం తీసుకునే ఆహారానికి , తాగే నీటికి కూడా అదే విధమైన గౌరవం ఇవ్వాలని సూచించారు. మన ప్రయత్నం విద్యార్థుల్లో మార్పు తెచ్చేలా ఉండాలని తద్వారా భారతదేశం ఒక పుణ్య ప్రదేశం కావాలని ఆకాంక్షించారు. పకృతి ధర్మం, కుటుంబం ధర్మం, సమాజ ధర్మం కాపాడుతూ జీవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యాసంస్థల యాజమాన్యాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లాడ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన చిన్నబ్బాయి





**తల్లాడ/డిసెంబర్22(జర్నలిస్ట్ వార్త):** ప్రమాణ స్వీకారానికి విచ్చేస్తున్న సందర్భంగా విజయోత్సవ ర్యాలీ లో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర పాల్గొన్నారు.ప్రమాణ స్వీకారం కి ఘనంగా తరలి వచ్చిన అభిమానులు

దమ్ము ఉంటే గెలిచి చూపించు అనే ఆ చాలెంజ్ ను నిరూపించుకున్న తల్లాడ నారాయణ పురం గ్రామ ప్రజలు నాకు ఓటు రూపం లో యిచ్చిన తీర్పు రుణం తీర్చుకోలేనిదని అందుకు తల్లాడ గ్రామ పంచాయతీ నీ ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా అని హామీ ఇచ్చారు.తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన పెరిక.నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) ముందు గా నారాయణపురం గ్రామం లో రామాలయం లో పూజలు నిర్వహించిన సర్పంచ్ పెరిక నాగేశ్వరావు చిన్నబ్బాయి, పూజ అనంతరం ప్రమాణ స్వీకారం కి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ విజయోత్సవ ర్యాలీ కి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్రవెంకటవీరయ్య హాజరైనారు.నారాయణపురం నుంచి తల్లాడ వరకు అన్ని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. తదనంతరం గ్రామపంచాయతీకి ప్రమాణ స్వీకరానికి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్స్ అందరూ హాజరైనారు. తల్లాడ ఈవో కృష్ణారావు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లతో ప్రమాణ స్వీకారం చేపియటం జరిగింది.ఈ సందర్భంగా తల్లాడ గ్రామ సర్పంచ్ గా పెరిక నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లాడ నారాయణపురం గ్రామ ప్రజలు ఓటు ద్వారా నాకు ఇచ్చిన తీర్పు నా జీవితాంతం మీకు రుణపడి ఉంటా, ఎన్నికల ముందు కొంతమంది నాయకులు నీకు దమ్ముంటే గెలిచి చూపించు అన్నారు, ప్రజలు నాకు ఇచ్చిన తీర్పు అది ఈరోజు నిజమైనది.తల్లాడని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దే దాకా నేను పనిచేస్తానని మీ అందరికీ మాట ఇస్తున్న, ముందుగా గ్రామంలో కోతులు ప్రధాన సమస్యగా ఉంది. మొదటి ఈ సమస్యనే తీసుకొని గ్రామంలో కోతులు లేకుండా చేస్తానని మాట ఇస్తున్న , డ్రైనేజీల సమస్య , గ్రామపంచాయతీలో ఎ సమస్యలు ఉన్న, మీ అందరి కి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. నా వద్దకు రండి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కృషితో, అదేవిధంగా రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, వద్ది రాజు రవిచంద్ర ల ఆశీస్సులతో తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు తీసుకొని వచ్చి నా శక్తి మేరకు నేను పనిచేస్తానని మాట ఇస్తున్న. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి), ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట లాల్, టిడిపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు, మండల అధ్యక్షులు శ్రీనివాసరాజు, నాయకులు దగ్గుల.శ్రీనివాసరెడ్డి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు (జి వి ఆర్), షేక్ ఈసూబ్, గుంటుపల్లి వెంకటయ్య, రాయల తిరుమలయ్య, వేమిరెడ్డి చిన్నకృష్ణారెడ్డి, ముకర.ధోనేష్, గుండ్ల. వేంకటేశ్వర్లు, మొక్క.కృష్ణార్జున్ , కొమ్మినేని. రామయ్య, షేక్. కామల్, దగ్గుల.రాజశేఖర్ రెడ్డి, మొక్క.సత్యనారాయణ, తుమ్మల పల్లి. రామరావు, టెంట్ హౌస్ సురేష్, తెల్లూరి. రఘు, వార్డు మెంబర్లు పెరిక. శ్రీలేఖ, ఏనిక. వెంకట లక్ష్మీ,గుంటుపల్లి. కుమారి,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతి సెక్రటరీ ఆధ్వర్యంలో అల్లీనగరం గ్రామపంచాయతి నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారం




**ఖమ్మం/డిసెంబర్22 (జర్నలిస్ట్ వార్త):**తన స్వగ్రామంలో జరిగిన ఈ వేడుకలో ఖమ్మం జిల్లా సర్పంచ్ సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథంతో పాటు గ్రామపెద్దలు వాసిరెడ్డి ఉపేంద్ర కృష్ణప్రసాద్ సూర్యదేవర హనుమంతరావు తదితరులుపాల్గొని నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు చెప్పి అభినందనలు తెలిపి గ్రామభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అందుకు అందరూ సహకరిస్తారని తెలిపారు. తదుపరి అందరూ కలిసి గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు

# భరత్ క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**మధిర/డిసెంబర్22(జర్నలిస్ట్ వార్త):** జీసస్ గ్రేస్ ఫ్రూట్స్ జ్యూస్ సెంటర్ యజమాని వడ్డబోయిన ఉపేంద్ర భరత్ క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు. ఉపేంద్ర భరత్ మీకు క్రీస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు, మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఆయన చల్లని దీవెన ఉండాలని మీరు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ మీ ఫ్రూట్ జ్యూస్ వ్యాపారాల్లోనూ ఇంకా దినదిన అభివృద్ధి ఎదగలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము ఉపేంద్ర భరత్ క్రీస్తు జన్మదిన సందర్భమును మానసిక దివ్యాంగ పిల్లలతో పంచుకోవాలని వారికి అన్న వితరణ చేసినందుకు చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు

# గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం జక్కంపూడి కిషోర్





**తల్లాడ/డిసెంబర్22(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలో బిల్లుపాడు, రామచంద్రపురం, కొత్త వెంకటగిరి గ్రామాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని పంచాయితీ కార్యాలయంలో ప్రశంసించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రమాణ స్వీకారం మహోత్సవం చేపించారు.సర్పంచులు మాట్లాడుతూ మూడు గ్రామాల విధులు సక్రమంగా నిర్వహిస్తామని. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా పనిచేస్తూ. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని సూచించారు. సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో గ్రామంతో పాటు మండలంలోని తండా గ్రామాల్లో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, దీవెల వెంకటేశ్వరావు, తోట రామారావు,ఎన్నిక కృష్ణవేణి,ఉప సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, నరసింహ చారి, వార్డు సభ్యులను అభినందించి, శాలువాలు కప్పి సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఎల్లప్పుడూ నిబద్ధతగా ఉంటుందని, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని సామినేని రామ్, అప్పారావు,తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దీవె ల కృష్ణయ్య, సిరిశాలసత్యనారాయణ,నరసింహారావు, జక్కంపూడి రమేష్, వేముల గోవిందు, నారపోగు ప్రసాద్ బాబు,ఐ నరసరావు, శరత్ బాబు, రాంబాబు, వసంతరావు , అనంత రాములు,కృష్ణయ్య ,కంత్రి షాజహాన్, గఫూర్, నాగులు మీరా, సలీం, టిడిపి కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలు, రేగల రామారావు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి



**తల్లాడ/డిసెంబర్22(జర్నలిస్టు వార్త):** మండల పరిధిలోముద్దునూరుగ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార చేసిన సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లు ప్రమాణస్వీకారం చేశారు.నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడురావూరి రవి ప్రసాద్, గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. మండల పరిషత్తు అధికారితో అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్ యర మల రామ్మోహన్ రెడ్డిమాట్లాడుతూ గ్రామ పెద్దల సహకారంతో గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.,గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటానని, గ్రామస్తులు అత్యధిక మెజారిటీతో సభ్యులు గెలుపొందారని ఆనందం వ్యక్తం చేశారు.

## ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా

# మాచర్ల జ్యోతి ఏలియా బాధ్యతల స్వీకారం

### -ఎంపీ కడియం కావ్య శుభాకాంక్షలు



**ధర్మసాగర్ /డిసెంబర్22( జర్నలిస్ట్ వార్త):**ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా శ్రీమతి మాచర్ల జ్యోతి ఏలియా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంపీ కడియం కావ్య హాజరై నూతన సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా గ్రామస్థాయిలో అమలు చేయడంలో సర్పంచ్ కీలక పాత్ర పోషించాలని ఎంపీ సూచించారు. అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీమతి మాచర్ల జ్యోతి ఏలియా మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో సమగ్ర గ్రామాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తానని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధిదీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

అలాగే విద్య, ఆరోగ్య రంగాల బలోపేతం, పేదలు%-%నిరుపేదల సంక్షేమానికి సంబంధించిన పథకాలను పారదర్శకంగా అమలు చేస్తామని, పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకుని గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# పార్టీకి ద్రోహం చేస్తే సహించేది లేదు.

## తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్



**సత్తుపల్లి/డిసెంబర్22(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పదవులు అనుభవిస్తూ, పార్టీ ప్రయోజనాలకు విఘాతం కలిగించే వారిపై సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సత్తుపల్లిలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అండతో గుర్తింపు తెచ్చుకుని, ఇప్పుడు పార్టీకి ద్రోహం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పార్టీ పట్ల విధేయత లేకుండా క్రమశిక్షణ ఉల్లంఘించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా ఎవరిస్తే ఎంతటి వారైనా కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయాలు చేసుకోవాలంటే పార్టీ నుంచి వెళ్ళిపోయి మీకు నచ్చిన పార్టీలో ఉండి రాజకీయాలు చేసుకోవాలని ఒకే పార్టీలో ఉండి పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల పట్ల నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు.

## రెండో సారి ఉప సర్పంచ్ గా

# గుంజ వీరస్వామి ప్రమాణ స్వీకారం..



**బయ్యారం/డిసెంబర్ 22 (జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఈ నెల 14న జగ్గుతండ గ్రామ పంచాయతీకి జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 6వ వార్డు మెంబెర్ పోటీచేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుంజ వీరస్వామి ఘన విజయం సాధించారు.ఆయన తన ప్రత్యర్థిపై 22 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం విశేషం.వరుసగా రెండవసారి ఉప సర్పంచ్ గా ఎన్నికైన ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గుంజ వీరస్వామి జగ్గుతండ గ్రామ పంచాయతీ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనపై మరోసారి నమ్మకం ఉంచి గెలిపించినందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ,గ్రామ పంచాయతీని సర్పంచ్ జయంతి వెంకటకృష్ణ సహకారంతో మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని,నిరంతరం ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు కోసం కట్టుబడి ఉంటానని తెలిపారు.వీరి ప్రమాణ స్వీకరోత్సవంలో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

# పెద్దినేని దంపతులకు ఘన సన్మానం.



**బయ్యారం/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీలో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పెద్దినేని శాంత 194 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.ఈ ప్రమాణస్వీకారోత్సవంలో 14వ వార్డు సభ్యులు పెద్దినేని శాంత(బేబీ) వెంకటేశ్వరావులను బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి,ఉప సర్పంచ్ ఏనుగుల ఉమ, తోటి వార్డు సభ్యులతో కలిసి ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి,నందిపటి భవాని, మండ రేణుక,బట్టు ఉమ,సరోజన,సరిత,తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ముక్కెర స్వరూప రవిని సన్మానించిన గంగుల మనోరంజన్ రెడ్డి



**స్టేషన్ ఘన్ పూర్/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త)** : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతన సర్పంచ్ ముక్కెర స్వరూప రవి యాదవ్ సోమవారం పదవి ప్రమాణ స్వీకారం చేసి సర్పంచిగా బాధ్యతలు చేపట్టా రు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు, సివిల్ కాంట్రాక్టర్ గంగుల మనోరంజన్ రెడ్డి గ్రామానికి చేరుకొని నూతన సర్పంచ్ ముక్కెర స్వరూప రవి యాదవ్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా అన్ని విధాల కృషి చేయాలని కోరారు. పార్టీలకతీతంగా అందరినీ కలుపుకుపోయి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దా లని అన్నారు. ప్రజలందరి సహకారం ఉంటేనే గ్రామం అన్నివిధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# జిపి భవనానికి నాలుగు గుంటల స్థలం అందజేసిన చల్లా సుధీర్ రెడ్డి



**స్టేషన్ ఘన్ పూర్/ డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త) :** మండలంలోని జిట్టగూడెం గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి తన తండ్రి ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం నాలుగు గుంటల స్థలం అందజేసినట్లు తెలిపారు. అట్టి భూమిలో నూత న గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించడం జరిగింది. భూమి అందజేసిన స్థల దాత చల్లా సుధీర్ రెడ్డి ని సోమవారం నూతన సర్పంచ్ బానోతు బాలు నాయక్, ఉపసర్పం చ్ లునావత్ రజిత రవీందర్,మాజీసర్పంచ్ మాలోతు లలిత హనుమంత్, మాజీ ఉపసర్పంచ్ బానోతు రవీందర్ నూతన పాలకమండలిసభ్యులు శాలువాతో సన్మానించారు.అదేవిధంగా సర్పంచ్ బానోతు బాలు నాయక్,ఉపసర్పంచ్ లునావత్ రజిత రవీందర్,వార్డు సభ్యులను చల్ల సుధీర్ రెడ్డి శాలువా లతో సన్మానించా రు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ప్రమాణ స్వీకరానికి హాజరైన ఎమ్మెల్యే.




**బయ్యారం/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**
బయ్యారం మండలంలో రెండో మేజర్ కొత్తపేట గ్రామపంచాయతీకి సర్పంచ్ గా భూక్య ప్రవీణ్ నాయక్,ఉప సర్పంచ్ గా రావి వీరబాద్రరావు సోమవారం పంచాయతీ కార్యాలయంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో దీపిక ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారంలో సినీ కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.14 మంది వార్డు సభ్యులతో ఎంపీడీవో విడివిడిగా ప్రమాణ స్వీకారాన్ని చేయించారు.ఈ సందర్భంగా నూతనంగా విధులు చేపట్టిన సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తపేట పంచాయతీని అగ్రగామిగా నిలిపే విదంగా అభివృద్ధి పనులు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీస్సులతో ముందుకు తీసుకువెళ్తానని గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా అందరినీ కలుపుకుని పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని ప్రజలకు హామీ ఇచ్చారు.తనమీద విశ్వాసముంచిన ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్థికంగా బలపడిన వ్యక్తులు గ్రామ అభివృద్ధికి సమయం కేటాయించి అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం తరపున నా సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,పెండ్యాల శివయ్య,వడ్లమూడి సురేష్,వడ్లమూడి కోటేశ్వరరావు,తీగల వెంకటయ్య,చల్లా సురేష్,మొదగుల శ్రీహరి,పెండ్యాల శ్రీనివాస్ రావు,గట్టు శ్రీను,ఎస్కే ఇస్మాయిల్,అన్నపూర్ణ,బొమ్మకంటి రాంబాబు, పుల్లూరి బాలరాజు,గ్రామ నాయకులు,ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికలు ముగిశాయి గ్రామాభివృద్ధి మొదలవుతుందా?

## నూతన సర్పంచుల ముందున్నది కఠిన పరీక్షేనా?




**ధర్మసాగర్ /డిసెంబర్22 ( జర్నలిస్ట్ వార్త):**
గ్రామ స్వరాజ్యానికి పునాది అయిన గ్రామ పంచాయతీల్లో ఎన్నికల హడావుడి ముగిసింది. ప్రజల తీర్పుతో నూతనంగా ఎన్నికైన సర్పంచులు అధికారుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని 19 గ్రామాల్లో ఈ ప్రక్రియ పూర్తయింది. ప్రచార సమయంలో గ్రామాల రూపురేఖలు మార్చేస్తామని, మౌలిక వసతులను మెరుగుపరుస్తామని, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఇచ్చిన హామీలు ఇప్పుడు వారి ముందున్న పెద్ద సవాల్‌గా మారాయి.

**అప్పుల ఊబిలో గ్రామ పంచాయతీలు**

ధర్మసాగర్ మండలంలోని చాలా గ్రామ పంచాయతీల ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉంది. గత పాలకవర్గాల కాలంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు ఇంకా చెల్లించాల్సి ఉంది. కాంట్రాక్టర్ల బకాయిలు, విద్యుత్ బిల్లులు, వీధిలైట్ల నిర్వహణ ఖర్చులు, పారిశుధ్య కార్మికుల జీతాలు కలిపి గ్రామ పంచాయతీలపై అప్పుల భారం పెరిగిపోయింది. ఈ పరిస్థితుల్లో కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులు అభివృద్ధి పనులు ఎలా ప్రారంభిస్తారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**త్రాగునీరు - మండలానికి ప్రధాన సమస్య**

ప్రతి గ్రామంలో ప్రధాన సమస్యగా త్రాగునీటి కొరత నిలుస్తోంది. బోర్లు ఎండిపోవడం, పైపులైన్ల లీకేజీలు, మోటార్ల మరమ్మతులు వంటి సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలుగా మారాయి. వేసవి సమీపిస్తుండటంతో ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది. కొత్త సర్పంచులు బాధ్యతలు చేపట్టిన వెంటనే త్రాగునీటి సమస్యకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**డ్రైనేజీ, పరిశుభ్రత సమస్యలు**

డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో అనేక గ్రామాల్లో మురుగునీరు వీధుల్లోనే నిలుస్తోంది. దీనివల్ల దోమల బెడద పెరిగి, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. పారిశు ధ్య పనులకు సరైన నిధులు లేకపోవడం, సిబ్బంది కొరత కూడా సమస్యగా మారింది. స్వచ్ఛ గ్రామ లక్ష్యం మాటల్లోనే మిగిలిపోతుందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**వీధిలైట్లు, సీసీ రోడ్లు%% ఎప్పుడొస్తాయో?**

రాత్రివేళల్లో వీధిలైట్లు వెలగక గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాడైన లైట్ల మరమ్మతులకు కూడా నిధులు లేని పరిస్థితి ఉంది. ఇక సీసీ రోడ్ల విషయానికి వస్తే చాలా గ్రామాల్లో ప్రధాన వీధులే మట్టిరోడ్లుగా ఉన్నాయి. వర్షాకాలంలో గ్రామాలు గుంతల మయం అవుతున్నా శాశ్వత పరిష్కారం మాత్రం దూరంగా ఉంది.

**అభివృద్ధి కత్తి మీద సామే**

ఈ పరిస్థితులన్నింటిని చూసినప్పుడు నూతన సర్పంచుల ముందున్న అభివృద్ధి ప్రయాణం కత్తి మీద సామే అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రజలు ఆశలు పెట్టుకున్నారు, హామీలు ఇచ్చారు, కానీ చేతిలో నిధులు లేవు. ఒకవైపు ప్రజల ఒత్తిడి, మరోవైపు ఆర్థిక పరిమితులుఈ రెండింటి మధ్య సర్పంచులు సమతుల్యం సాధించాల్సిన పరిస్థితి నెలకొంది.

**నిధులు లేక అభివృద్ధి అసాధ్యం**

గ్రామాభివృద్ధి పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులపై ఆధారపడి ఉందని మండల ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. ప్రత్యేక గ్రాంట్లు, పథకాలు గ్రామాలకు అందితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడుతున్నారు. అలాగే ఎమ్మెల్యే, ఎంపీ నిధులు గ్రామాలకు కేటాయిస్తేనే పెద్దఎత్తున పనులు చేపట్టగలమని స్థానిక నాయకులు అంటున్నారు.

**ప్రజల ఆశలు - ప్రభుత్వాలపై భారం**

"ప్రచారంలో చెప్పిన మాటలు ఇప్పుడు కార్యరూపం దాల్చాలంటే ప్రభుత్వాలు సహకరించాలి" అని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గ్రామాలకు ప్రత్యేక నిధులు విడుదల చేయకపోతే అభివృద్ధి జరిగేది దేవుడికే ఎరుగు అనే స్థాయిలో పరిస్థితి ఉందని వ్యాఖ్యానిస్తున్నారు.

**భవిష్యత్తు ఎలా?**

ప్రజల భాగస్వామ్యం, అధికారుల సహకారం, ప్రభుత్వ నిధులు సమయానికి అందితేనే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయి. లేకపోతే నూతన సర్పంచుల పాలన కూడా గతాలానే పరిమితమైపోతుందన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల తర్వాత మొదలైన ఈ పాలన పరీక్షలో నూతన సర్పంచులు ఎంతవరకు విజయం సాధిస్తారో రాబోయే రోజుల్లో తేలనుంది.

# గ్రామ పాలన బలోపేతమే లక్ష్యం

## - సర్పంచుల ప్రమాణ స్వీకారాల్లో ఎంపీ డా. కడియం కావ్య









**ధర్మసాగర్/డిసెంబర్ 22( జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ధర్మసాగర్ మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు ఎంపీ డా. కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన తోట నాగరాజు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య, ప్రజల విశ్వాసంతో సర్పంచ్‌గా ఎన్నికైన నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తూ గ్రామ సమస్యలపై పూర్తి అవగాహనతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు ఎమ్మెల్యే, ఎంపీ స్థాయిలో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని పేర్కొన్నారు. పెద్ద పెండ్యాల గ్రామానికి సెంట్రల్ లైటింగ్, రహదారులు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, సంక్షేమ పథకాల అమలులో తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

అనంతరం ధర్మసాగర్ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన మాచర్ల జ్యోతి, ముప్పారం గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన గుంటిపల్లి రేణుక వెంకట్ ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో కూడా ఎంపీ డా. కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పాలన బలోపేతమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల చేతుల్లోనే పరిపాలన ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ వ్యవస్థకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి కీలక రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. మహిళా సర్పంచులు గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని, మహిళల భాగస్వామ్యంతోనే సమగ్ర గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు రావాల్సిన నిధులను తగ్గిస్తూ వ్యవస్థను బలహీనపరుస్తోందని విమర్శించారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపదని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సంక్షేమం%–%అభివృద్ధిని సమాంతరంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా సొంత గూడు కల్పిస్తున్నారని వివరించారు.

ఈ కార్యక్రమాల్లో నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను ఎంపీ డా. కడియం కావ్య ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కక్కిరాలపల్లి సర్పంచ్‌గా బర్ల వాని రవి.

## ప్రజాసేవకే అంకితమవుతా సర్పంచ్ వాని రవి

**.ఐనవోలు/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**
కక్కిరాలపల్లి సర్పంచ్‌గా బర్ల వాని రవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాడుతూప్రజా సేవకే తమ జీవితం అంకితం చేస్తానని హామీ ఇచ్చారు నూతన సర్పంచ్ వాని రవి లు. కక్కిరాలపల్లి గ్రామంలో ప్రజాపాలనకు నూతన అధ్యాయం ప్రారంభమైందని. గ్రామ సర్పంచ్‌గా బర్ల వాని రవి సోమవారం అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు.ప్రజలు తనపై పెట్టుకున్న విశ్వాసానికి తగ్గట్టుగా అహర్నిశలు గ్రామాభివృద్ధి, ప్రజాసేవకే అంకితమవుతానని స్పష్టం చేశారు. ముఖ్యంగా వితంతు, వృద్ధాప్య, వికలాంగుల నూతన పింఛన్ల



మంజూరుకు నిరంతరం కృషి చేస్తానన్నారు.గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ శుద్ధి పనులు, వీధిలైట్ల మరమ్మతులు, పారిశుద్ధ్యంపై తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైన అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు, వివిధ కుల సంఘాల కమిటీ హాళ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు.స్థానిక ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సకాలంలో అమలు చేస్తూ, ప్రతిక్షణం ప్రజల మధ్యే ఉండి సేవ చేస్తానని సర్పంచ్ బర్ల వాని రవి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శు భాకాంక్షలు తెలిపారు.

# రన్‌వేపై నేలపై కూర్చుని పరీక్ష

## ఒడిషా ఘటనపై సోషల్ మీడియాలో వైరల్


**భువనేశ్వర్,డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త)::** ప్రభుత్వ ఉద్యోగం కోసం వేలాది మంది అభ్యర్థులు ఎయిర్‌పోర్ట్ రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష రాశారు. రన్‌వేపై పరీక్షా అని ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఇటీవల ఒడిశాలో జరిగిన ఈ ఘటన సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. హోంగార్డు ఉద్యోగం కోసం అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఒడిశా ప్రభుత్వం సంబల్‌పూర్ జిల్లాలోని జమర్‌పాలి రన్‌వేను కేటాయించారు. డెస్కులు, మ్యాట్‌లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా 8,000మందికి పైగా అభ్యర్థులు రన్‌వేపై కూర్చుని పరీక్ష రాశారు. అభ్యర్థులను పర్యవేక్షించేందుకు డ్రోన్‌లను వినియోగించడం గమనార్హం.వివరాల ప్రకారం.. సబల్‌పూర్ జిల్లాలోని 24 పోలీస్‌స్టేషన్‌లలో హోంగార్డు పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టులకు కనీస అర్హత 5వ తరగతి ఉత్తీర్ణత. కేవలం 187 పోస్టుల కోసం జిల్లా వ్యాప్తంగా 8,000మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఎంబిఎ, ఎంసిఎ, గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు, డిప్లమో, ఐఐటి శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన వారు కూడా ఉన్నారు. అభ్యర్థులను ఉదయం 6.00గంటలకు రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే ఉదయం 9.00 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడ్డారు. ఉదయం 10.30గంటలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేయబడ్డాయి. 50మార్కుల ప్రశ్నాపత్రంలో 20 మార్కులకు పేరా రైటింగ్, 30 మార్కులకు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు ఉన్నాయి. ముగ్గురు అదనపు సూపరింటెండెంట్లు, 24మంది ఇన్స్పెక్టర్లు, 86మంది సబ్‌ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లతో పాటు వందమందికి పైగా హోమ్ గార్డులు, ట్రాఫిక్ సిబ్బందిని అభ్యర్థులను పర్యవేక్షించారు.ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుద్యోగ సమస్యకు ఈ ఘటన నిదర్శనమని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఉపాధి కల్పనలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యమైందని మండిపడ్డాయి.

## గ్రామ అభివృద్ధే లక్ష్యం గా ముందుకు సాగాలి : ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట/డిసెంబర్22(జర్నలిస్ట్ వార్త):**గ్రామ అభివృద్ధే లక్ష్యం గా ముందుకు సాగాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు.సోమవారం నూతన సర్పంచ్ లకు శాలువాతో సత్కరించి అభినందించారు.వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట, చంద్రుతండా, అంబేద్కర్ నగర్ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వర్ధన్నపేట మండలం బం డౌవుతపురం గ్రామ సర్పంచ్ బత్తిని దశరథం ని ఎమ్మెల్యే అభినందించి నూతన సర్పంచిగా శాలువా కప్పి అభినందించారు.అనంతరం దశరథం ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.చంద్రుతండా గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన భూక్యా నీలరవి నాయక్, దమ్మన్నపేట గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన దుబ్బ అంజయ్య, ఉప సర్పంచ్ ని,అంబేద్కర్‌నగర్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన చిటూరి




రాజు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్



నాగరాజు నూతన సర్పంచులు, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శక పాలన అందించాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### -తాటికాయల ఉపసర్పంచ్ పెసరు శివకృష్ణ



**ధర్మసాగర్/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని తాటికాయల గ్రామాన్ని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి మరియు వరంగల్ ఎంపీ కడియం కావ్య సహకారంతో రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని తాటికాయల ఉపసర్పంచ్ పెసరు శివకృష్ణ తెలిపారు. సోమవారం పదవీ ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, వీధిదీపాలు, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. గ్రామంలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రజల సహకారంతో పనిచేస్తానని తెలిపారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం, వార్డు సభ్యులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శక పాలన అందిస్తామని, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని ఉపసర్పంచ్ శివకృష్ణ పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేయడమే తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్క రవీందర్, మాజీ ఉపసర్పంచ్ బొల్లెపాక అన్నపూర్ణ కుమార్, వార్డు సభ్యులు పెసరు స్వామి, దువ్వల సుమన్,పిట్టల బిట్టు,పెసరు కృష్ణవేణి,బొల్లెపాక అనిత సంపత్, పట్ల యాదమ్మ రాంచందర్, పట్ల రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్ల మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లెపాక నగేష్, పట్ల శ్రీనివాస్, నల్ల రమేష్, పట్ల రాజమౌళి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అనే నేను..

## వర్ధన్నపేట మండలం18 గ్రామాల్లో కొలువుదీరిన సర్పంచ్ లు



అంబేద్కర్ నగర్ సర్పంచ్ రాజు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజ్



దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ దుబ్బ అంజయ్య ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజ్



చంద్ర తండా సర్పంచ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట మండలంలో 18 గ్రామ పంచాయతీల గాను నూతనంగా ఎన్నికైన సర్పంచులు సోమవారం స్పెషల్ ఆఫీసర్ సెక్రెటరీ ఆధ్వర్యంలో సర్పంచ్ బాధ్యతలు చేపట్టారు. గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వార్డు నెంబర్లు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సభ నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాలకు చేయబోయే హామీలు ప్రజలకు ఇచ్చిన మాట తీరును నిలబెట్టుకుంటామని తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో నూతన వారెవరికి తీసుకువచ్చి మునుపన్నడు లేని విధంగా తమ హయాంలో అభివృద్ధి చేసి చూపెడతామని హితవు పలికారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వివరాలు ఇలా ఉన్నాయి 1) అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్ గా చిటూరి రాజు, ఉప సర్పంచ్ గా జోగు చంద్రయ్య. 2) బండౌవుతపురం గ్రామ సర్పంచ్ గా బత్తిని దశరథం, ఉప సర్పంచ్ గా మంద సుకన్య,3) వెంకట్రావు పెల్లి (బొక్కలగూడెం) గ్రామ సర్పంచ్ గా కుల్ల పావని,4) చంద్రు తండా సర్పంచ్ గా భూక్య నీల, ఉప సర్పంచ్ భూక్య బుజ్జి. 5) చెన్నారం గ్రామ సర్పంచ్ గా సింధం లలిత, ఉప సర్పంచ్ గా మంద రవి. 6) దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ గా దుబ్బ అంజయ్య, ఉప సర్పంచ్ గా మేరుగు రమేష్.. 7) దివిటిపల్లి గ్రామ సర్పంచ్ గా ఏదుదోడ్ల అహల్యదేవి, ఉప సర్పంచ్ గా కున్నూరు స్రవంతి. 8) ఇల్లంద గ్రామ సర్పంచ్ గా బేతి సాంబయ్య, ఉప సర్పంచ్ గా బొచ్చు జ్యోతి. 9) కడారి గూడెం గ్రామ సర్పంచ్ గా పింగిలి నాగమణి. ఉపసర్పంచ్ గా చెన్న ఎల్లయ్య. 10) కాషా గూడెం గ్రామ సర్పంచ్ గా పంత రజాక్, ఉప సర్పంచ్ గా షేక్ మధర్. 11) కట్రీయాల గ్రామ సర్పంచ్ గా రాయపురం రమ్య, ఉప సర్పంచ్ గా నాంపల్లి రవీందర్. 12) కొత్తపెల్లి గ్రామ సర్పంచ్ గా కౌడాగాని సునీత, ఉప సర్పంచ్ గా సోల్తి స్రవంతి. 13) ల్యాయబర్తి గ్రామ సర్పంచ్ గా మన్నూరి శారద, ఉప సర్పంచ్ గా సంకినేని గంగరాజు. 14) నల్లబెల్లి గ్రామ సర్పంచ్ గా జక్కి అనిత, ఉప సర్పంచ్ గా మేకల దేవేందర్. 15) రామవరం గ్రామ సర్పంచ్ గా చిరుముళ్ల మీనా. ఉప సర్పంచ్ గా ఆకుల రాకేష్. 16) రామ్ దాన్ తండా సర్పంచ్ గా గుగులోతు వెంకన్న, ఉప సర్పంచ్ గా గూగుల్ వద్దు శ్రీను. 17) రామోజీ కుమ్మడిగూడెం తండా సర్పంచ్ గా భూక్య సుశీల, ఉప సర్పంచ్ గా భూక్య తిరుపతి. 18) ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ గా సినలపెల్లి రాజు,ఉప సర్పంచ్ గా ఆగప్పటి రాజు. లు ప్రమాణ స్వీకారం చేశారు.



కొత్తపెల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరిస్తున్న సర్పంచ్ కౌడగాని సునీత



ల్యాబర్తి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మున్నూరు శారద సోము ప్రమాణ స్వీకారం

## జగ్గుతండా సర్పంచ్ గా బొల్లి జయంతివెంకటక్రిష్ణ ప్రమాణ స్వీకారం.

### -ఉప సర్పంచ్ గా గుంజ వీరస్వామి.



**బయ్యారం/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**బయ్యారం మండలంలోని జగ్గుతండా పంచాయతీ సర్పంచ్ గా బొల్లి జయంతి వెంకటకృష్ణ,ఉప సర్పంచ్ గా గుంజా వీరస్వామి,వార్డు సభ్యుల చేత పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మణరావు సోమవారం ప్రమాణస్వీకార కార్యక్రమం జగ్గుతండా పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఉపసర్పంచ్ గా గుంజా వీరస్వామి రెండోసారి పదవిని చేపట్టగా మిగతా సభ్యులు మొదటిసారిగా పంచాయతీకి ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రణాళిక పద్ధతిలో జగ్గుతండా అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని,గ్రామ పంచాయతీ పరిధిలో మురుగు కాలువలు, అంతర్గత రహదారులు,విద్యుత్తు, తాగునీరు వంటి మౌలిక వసతులకు శాశ్వత పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేస్తానని అన్నారు. జగ్గుతండా ప్రజలు మాకు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ వారికి ఎల్లవేళలా సేవలు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ అభివృద్ధికి కృషిచేసి అందరి మన్నాలను పొందుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఉష,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి,అంగిరేకుల లలిత,ఈసం పావని,కంద్రతి యాకేష్,బానోత్ స్వాతి, మక్కల దుర్గారావు,వట్టం సావిత్రి,గుగులోత్ రూపేస్,ధర్మాషోత్ కవిత,రాఘవేంద్ర,అంగిరేకుల నాగేశ్వరావు,సూరం సుధాకర్ రెడ్డి,నాగేందర్,యాల్లవుల మల్లయ్య,కురియాల చంద్రయ్య,మౌలానా,గుర్రం పూర్ణయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్,వార్డు సభ్యులను సన్మానించిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్క రవీందర్



**ధర్మసాగర్/డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**తాటికాయల గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ పెసరు శివకృష్ణతో పాటు వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్క రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజలిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చేలా పని చేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా భాస్క రవీందర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన అజెండా అని, పంచాయతీ పాలకవర్గానికి పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఉపసర్పంచ్, వార్డు సభ్యులు సమిష్టిగా పనిచేయాలని కోరారు.సన్మాన కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెసరు శివకృష్ణతో పాటు వార్డు సభ్యులు పెసరు స్వామి, దువ్వల సుమన్,పిట్టల బిట్టు,పెసరు కృష్ణ వేణి,బొల్లెపాక అనిత సంపత్, పట్ల యాదమ్మ రాంచందర్, పట్ల రమేష్ పాల్గొన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్థులు హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# క్రైస్తవులకు అండగా కూటమి ప్రభుత్వం

**చర్చిల నిర్మాణం, పాస్టర్లకు గౌరవ వేతనాలు, స్మశాన వాటికలకు ప్రభుత్వ స్థలాలు**

**విజయవాడలో జరిగిన హై టీ కార్యక్రమం**

**ఏ- ప్లస్ కన్వెన్షన్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు**



విజయవాడ **డిసెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**రాష్ట్రంలో క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తూ అండగా నిలుస్తున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.సోమవారం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ నేతృత్వంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా హై టీ ( తేనేటి విందు) సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. విజయవాడ నగరంలోని ఏ- ప్లస్ కన్వెన్షన్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనారిటీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మత సామరస్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు.మైనారిటీల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఫరూక్ అన్నారు.ఐదేళ్లు గత ప్రభుత్వంలో క్రైస్తవుల అభివృద్ధి అధోగతి పాలు అయిందని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. క్రైస్తవుల స్మశాన వాటికల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించామన్నారు.ముఖ్యమంత్రి గా చంద్రబాబు హయాంలోనే క్రైస్తవులు జెరూసలెం యాత్రకు ఆర్థిక సహాయం అందించే పథకం తెచ్చి అమలు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది జెరూసలేం యాత్రకు నిధులు కేటాయించామని తెలిపారు. గుంటూరులో గతంలో టిడిపి ప్రభుత్వం రూ. 16 కోట్లతో క్రిస్టియన్ భవన్ నిర్మాణ పనులు చేపట్టి 70 శాతం పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు పూర్తి కి గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు.అదనంగా నిధులు మంజూరు చేసి త్వరలోనే పూర్తి క్రిస్టియన్ భవన్ పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హై టీ కార్యక్రమం కోసం జిల్లా కు రూ. 2 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసి ఘనంగా నిర్వహించామన్నారు.గత ప్రభుత్వ వైఖరితో, వ్యవస్థలన్నీ గాడి తప్పి, తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రాన్ని గాడిన పెడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యం లోని కూటమిప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి ఫరూక్ కోరారు. ఏసుక్రీస్తు శాంతి, కరుణ బోధనలను ఆచరిస్తూ, క్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్ జవహర్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీ,మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఎండి ఏ. శేఖర్,రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన బిషప్ లు, పాస్టర్లు, దైవ ప్రసంగీకులు, క్రైస్తవ మత పెద్దలు, భారీ ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు.

## రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు

### జనవరి నుంచి అభివృద్ధి పనులకు శ్రీకారం

### పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి



గుంటూరు,**డిసెంబర్ 22 జర్నలిస్ట్ జర్నీ న్యూస్** జనవరి నుంచి రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు జరుగుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ చెప్పారు. మండలంలోని వడ్డమానులో రూ 98.7 లక్షలతో నిర్మించిన రోడ్డును మంత్రి సోమవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అమరావతి రాజధాని ప్రపంచంలో టాప్ 5 లో ఉండేలా నిర్మిస్తున్నామన్నారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములిచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. రాజధానిలోని 29 గ్రామాల్లో జనవరి నుంచి మౌలిక వసతుల పనులు చేపడతామని మంత్రి నారాయణ చెప్పారు. అన్ని గ్రామాల్లో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద నీటి కాలువలు, వీధి లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్, స్పోర్ట్స్ సిటీ, రైల్వే లైన్, రైల్వే ట్రాక్ కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు తీసుకుంటామని మంత్రి మరోసారి స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్ కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, ల్యాండ్ పూలింగ్ కు ఎవరైనా ముందుకు రాకుంటే అప్పుడు భూసేకరణ పై నిర్ణయం తీసుకుంటామన్నారు.